# AIIMS Bibinagar Conducts Rally Program on the occasion of 100 crore plus COVID vaccination in India






## వంద కోట్ల వ్యాక్సినేషన్ భారత్‌కు ఓ ఘనత

బీబీనగర్, న్యూస్‌టుడే: దేశంలో వంద కోట్ల మందికి కొవిడ్ నివారణ టీకాల పంపిణీ భారత్ సాధించిన ఓ ఘనత అని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. దేశంలో 100 కోట్ల మందికిపైగా వ్యాక్సినేషన్ పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం బీబీనగర్ ఎయిమ్స్ నుంచి పెద్ద చెరువుకట్ట వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఫ్రంట్‌లైన్ వర్కర్స్‌ని అభినందించారు. అనంతరం పెద్ద చెరువు కట్ట సమీపంలో గాలిబుడగలు ఎగురవేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి డీన్ రాహుల్‌నారంగ్, పర్యవేక్షకుడు నీరజ్ అగర్వాల్, డీన్ రాహుల్‌నారంగ్, డాక్టర్ శ్యామల, బవ్ సింగ్, కల్యాణి, మహేశ్వర్‌రెడ్డి, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ పెద్ద చెరువు వద్ద బెలూన్లు ఎగురవేస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, తదితరులు

**Source:** Eenadu Dated: 11-11-2021

# వ్యాక్సినేషన్‌కు మద్దతుగా ర్యాలీ




ర్యాలీని ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, నవంబర్ 10 : దేశంలో 100 కోట్ల జనాభాకు పైగా కరోనా టీకాలు వేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు బుధవారం వైద్య కళాశాల నుంచి బీబీనగర్ పెద్ద చెరువు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ కరోనా నియంత్రణలో భాగంగా అతి తక్కువ సమయంలో 100 కోట్లకు పైగా టీకాలను వేయడం దేశానికే గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపరింటెండెంట్ నీరజ్ అగర్వాల్, పీఆర్ఓ శ్యామల, డాక్టర్లు, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**Source:** Namasthe Telangana **Dated:** 11-11-2021

# వంద కోట్ల వ్యాక్సిన్ పూర్తి



వ్యాక్సినేషన్ సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న డైరెక్టర్ వికాస్ భాటియా

**టీటీనగర్,నవంబర్10(ప్రభన్యూస్)** కరోనా వైరస్‌ను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ టీకా కేవలం తొమ్మిది నెలల్లో వంద కోట్ల డోస్ లు పూర్తి చేసి ప్రపంచంలోనే భారతదేశం స్ఫూర్తిదాయకంగా నిలిచింది అని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో కొవిడ్ వ్యాక్సిన్ టీకా వందకోట్ల డోస్‌లు పూర్తి కావడంతో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా ఎయిమ్స్ ఆవరణలో వైద్య అధికారులు, సిబ్బంది, వైద్య విద్యార్థులతో కలిసి గ్యాస్య బెలూన్స్ పైకి వదిలి వ్యాక్సినేషన్ సంబరాలు జరుపుకున్నారు. మెడికల్ సూపరింటెండెంట్ నిరజ్ అగర్వాల్, డిన్ రాహుల్ నారంగ్, డాక్టర్ శ్యామల, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Thu, 11 November 2021
https://epaper.prabhanews.com/c/64261379




# కోవిడ్ వ్యాక్సినేషన్ వంద కోట్లు పూర్తయిన సందర్భంగా ఎయిమ్స్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

(యాదాద్రి భువనగిరి జిల్లా) బీబీనగర్ ఎయిమ్స్ ఆధ్వర్యంలో భారతదేశంలో వందకోట్ల పూర్తయిన సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఎయిమ్స్ హాస్పటల్ నుండి బీబీనగర్ చెరువు వరకు సుమారు రెండు కిలోమీటర్ల నిర్వహించారు. ఈ ర్యాలీ లో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా,మెడికల్ సూపర్ డెంట్ నీరజ్ అగర్వాల్,డీన్ రాహుల్ నారంగ్,వైద్య అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ వంద కోట్ల కోవిడ్ వ్యాక్సినేషన్ పూర్తి కావడం చాలా సంతోషమని కేంద్ర ప్రభుత్వ నేతృత్వంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో వంద కోట్ల పైన వ్యాక్సినేషన్ పూర్తి చేయడం చాలా సంతోషమని ఎవరైనా వ్యాక్సిన్ చేసుకొని వారు వెంటనే వ్యాక్సిన్ తీసుకోవాలని త్వరలో 12 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసు వారికి కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ ప్రారంభిస్తుందని తెలిపారు.అనంతరం చెరువు దెగ్గర గ్యాస్ బేల్లూన్స్ గాలిలో వదిలారు.



**చెరువు దెగ్గర గాలిలో గ్యాస్ బేల్లూన్స్ వదులుతున ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా**

**Source:** 6tv News **Dated:** 11-11-2021